పారేయవద్దు ఒక లోటా వేడి నీటిలో వానవియండి. స్నానం చేసేటప్పుడు ఈ లోటా నీటిని మీరు స్నానం చేసే నీటికి కల్పుకుని స్నానం చేయండి. ఎండాకాలంలో ఇలా చేశారంటే ఎంతో ఫ్రెష్‌గా ఫీలవుతారు మీరు.— ముద్దా విజయలక్ష్మి



## చిట్కాలు

1. కాఫీ రుచి బాగా వుండాలంటే కొద్దిగా ఉప్పువేస్తే ఘుమఘుమ లాడుతూ ఉంటుంది.
2. పార్శిలు గట్టిగా కట్టాలంటే కట్టే ముందు దారాన్ని తడి చేసి కట్టండి.
3. కళ్ళ కలకను సులభంగా ప్రకృతి వైద్యంతో నయం చేసుకోవచ్చు. కళ్ళ కలక వచ్చినప్పుడు కళ్ళని చల్లని నీటితో శుభ్రంగా కడిగి కనురెప్పలు మూసుకొని పైన అరటి పండు ముద్దని పట్టించి మూడు గంటల సేపు బెండేజి కట్టి వుంచాలి. వెంటనే మొదటిసారికే కళ్ళ కలక మటు మాయం అవుతుంది. — ముద్దా విజయలక్ష్మి.



## అదీ సంగతి

స్వంత చిత్రంలో తను నటించకుండా సంజయ్ దత్‌ను ఎందుకు బుక్ చేసుకున్నారని అడిగితే, 'రాజీవ్ కపూర్ నటిస్తే ఎవరు చూస్తారు సినిమాని! అదే సంజయ్ దత్ నటిస్తే విరగబడి చూస్తారు' అన్నాడు రాజీవ్‌కపూర్ పగలబడి నవ్వుతూ!

# మోసం

దీర్ఘాలోచనలో లీనమై నెమ్మదిగా నడుస్తున్న రామారావు వెనక నుండి పరిగెత్తుకొస్తున్న ఇద్దరమ్మాయిలు అతడి వద్దకు రాగానే ఒక్కక్షణం హఠాత్తుగా ఆగి, రామారావుతో

"ఏమండీ! మా వెంట రౌడీలు పడ్డారు. వారి బారినుండి మమ్మల్ని కాస్త కాపాడండి" అనేసి, మరుక్షణం ఇద్దరు చెరోపక్క సందుల్లోకి పరుగు తీసి గోడలచాటున నక్కి దాక్కున్నారు.

కేవలం క్షణాల్లో జరిగిన ఈ తతంగమంతా రామారావుకి అర్థమయ్యే సరికి కొద్దిగా టైం పట్టింది. అంతలోనే కొందరు దుండగులు అక్కడికి వచ్చి "ఏయ్! ఎవరైనా ఇద్దరమ్మాయిలు ఇటు వెళుతూండగా చూశావా?" అనడిగారు రామారావుని.

"ఆ. చూశాను. ఇదిగో ఇలానే వెళ్ళారు" అంటూ ఎదురుగా కన్పిస్తున్న ఒక దారి చూపించి వారిని తప్పుదారి పట్టించాడు రామారావు.

వారటువైపు వెళ్ళిన కాస్సేపటికి ఆ ఇద్దరమ్మాయిలు అతనివద్దకు వచ్చి "మీరు చేసిన సహాయానికి చాలా థాంక్సండీ" అన్నారు.

"అదిసరే! ఇంతకీ వాళ్ళు మీ వెంట ఎందుకు పడ్డారు?" రామారావడిగాడు ఆ అమ్మాయిల్ని.

"అదంతా ఒక పెద్ద కథండి. మా నాన్నకి మేమిద్దరమే కూతుళ్ళం. మా చిన్నప్పుడే ఆయన పోయారు. పోతూ పోతూ తన ఆస్తంతా మా ఇద్దరి పేర వ్రాసి వెళ్ళారు. అప్పట్నుంచి మమ్మల్ని మా అంకుల్ పెంచుతూ వచ్చాడు. ఇప్పుడు మేము మేజర్లమయ్యేసరికి ఆస్తింతా తన పేర వ్రాసుకొని మమ్మల్ని సంతకాలు పెట్టమంటున్నాడు. దానికి మేం ఒప్పుకోక ఇంట్లోంచి తప్పించుకొని ఇలా వచ్చేశాం. మా వెంటబడ్డ ఆ రౌడీలు మ అంకుల్ మనుషులే" అంటూ వివరించింది ఆ ఇద్దరిలో ఒకమ్మాయి.

మరొకమ్మాయి, "మాకీ కాలనీ కొత్త. అప్పుడే చీకటి పడిపోతుంది. దానికి తోడు ఎక్కడికైనా వెళదామంటే ఆ రౌడీలు మళ్ళీ వెంటబడతారని భయం. అందుకే ఈ ఒక్కరాత్రి మీ ఇంట్లో ఆతిధ్యమిస్తే, మీ మేలు ఈ జన్మలో మరచిపోము. రేపు పొద్దున్నే లేచి మా దారిన మేం వెళ్ళిపోతాము" అని ప్రార్థించింది.

వారి కష్టాలకు జాలిపడి బాధలకి కరిగిపోయిన రామారావు "ఫర్వాలేదు రండి" అని వారిద్దరిని దగ్గర్లోనే ఉన్న తనింటికి తీసుకుపోయాడు.

## మినీకథ



మరుసటిరోజు ఉదయం ఆరుగంటలకు 'పేపర్' అన్న అరుపుకి నిద్ర మేల్కొన్న రామారావు న్యూస్ పేపర్ తిరగేస్తుండగా "క్రయిమ్" పేజీలో కనిపించిందా వార్త.

"సిటీలో ఆడదొంగలు."

"ఇటీవల నగరంలో అక్కడక్కడ చిల్లర దొంగతనాలు ఆరంభమయ్యాయి. అయితే ఈ దొంగతనాలు చేస్తున్నది యుక్తవయస్సులో ఉన్న ఇద్దరు ఆడవారు కావడం విశేషం. వీరిద్దరి తెలివిగా అబద్దాలు చెప్తూ అమాయక ప్రజల్ని తెలిగ్గా మోసం చేస్తున్నట్లు తెలుస్తోంది.

చదువుతున్న వార్తని సగంలోనే ఆపి ఇంట్లోకి పరుగెత్తి ముఖ్యమైన సామానంతా ఖాళీ అయిన ఇంటిని, తాళం ఊడదీసియున్న డబ్బు పెట్టెని చూస్తూ శిలా విగ్రహంలా నిలబడి నోరెళ్ళబెట్టాడు అమాయక రామారావు.

— బి.ఏ. జ్ఞానేశ్వర్